# సమాధానములు - విజేతలు

## Solutions & Winners

### పద'చదరంగం' సమాధానములు - చెక్'ఆటకట్టు'

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 కు | క్కు | 2 ట | 3 ము | X | 4 ప | 5 బ్బ | 6 ము |
| టి | X | 7 న్ను | ద | X | 8 ర్వ | పు | న |
| 9 ల | 10 త | X | 11 ము | 12 ది | త | X | గ |
| X | 13 మ | ద్దె | X | 14 న | ము | 15 లు | X |
| 16 ఈ | ల | X | 17 పో | క | X | 18 ము | 19 ద |
| 20 డు | పా | X | 21 రం | రు | ధి | న | వ |
| 22 జో | కు | X | 23 బో | డు | X | 24 వ | న |
| డు | X | 25 సా | కు | X | 26 ఏ | క | ము |

### పద'చదరంగం' విజేతలు

1. వాసంతి మాఘుపు, కాలిఫోర్నియా.
2. సరళ మామిడిపల్లి, సిన్సినాటి, ఒహాయో.
3. కొంతి శారద, కాకినాడ.
4. రాజేశ్వరరావు అయినాపురపు, విశాఖపట్నం.

సెయింట్ లూయిస్ దేవాలయ అర్చకులు

6. శ్రీనివాస్ దీవి.
7. వేదాంతం శర్మగారు.
8. జనార్ధనాచార్యులు గారు.
9. రామకృష్ణారావుగారు.

**సమస్యల'తోరణం' - సమాధానములు**

**1.** మోటారు A కుండీని 9 గంటలలో నింపుతుంది. అనగా ఒక గంటలో 1/9 వ భాగం నింపుతుంది. మోటారు B కుండీని 10 గంటలలో నింపుతుంది. అనగా ఒక గంటలో 1/10 వ భాగం నింపుతుంది. రెండూ కలిసి ఒక గంటలో (1/9 + 1/10) భాగాన్ని నింపుతాయి.
రెండూ కలిసి రెండు గంటలలో నింపే భాగము = 2(1/9 + 1/10) = 2  19/90 = 38/90.
మిగిలిన భాగము = 52/90.
మోటారు C కుండీని 5 గంటలలో ఖాళీ చేస్తుంది. అనగా ఒక గంటలో 1/5 భాగం ఖాళీ చేస్తుంది.
మూడు మోటార్లు ఒకేసారి పనిచేసినచో ఒక గంటలో నిండే భాగము = (1/9 + 1/10 - 1/5) = 1/90
మూడు మోటార్లూ ఒకేసారి పనిచేసినచో 52/90 భాగం నిండడానికి (52/90)/(1/90) = 52 గంటలు పడుతుంది.
అనగా మొదట రెండు మోటార్లు పనిచేసిన 2 గంటలూ కలిపి, మొత్తం ఆ కుండీ నిండడానికి 54 గంటలు పడుతుంది. అంటే 2 రోజుల 6 గంటలు.

**2.** ప్రొఫెసర్ వయస్సు x అనుకుందాం. కుమారుని వయస్సు x - 24. కుమారుని వయస్సు మనుమని వయస్సు కంటే 25 సంవత్సరములు ఎక్కువ. అనగా మనుమని వయస్సు x - 24 - 25= x - 49.
ప్రొఫెసర్ వయస్సు, మనుమని వయస్సు కలిపి 2x - 49.
2x - 49 = 73;
2x = 73 + 49 = 122;
x = 61.
కావున ప్రొఫెసర్ వయస్సు 61 సంవత్సరాలు.

**3.** సమాధానము 5.
**వివరణ:** (1 x 1), (1 x 2), (2 x 2.5), (5 x 3), (15 x 3.5), (52.5 x 4), (210 x 4.5).

**4.** సమాధానము : 3375.
**వివరణ:** వెనుక నుండి ముందుకు లెక్కకడితే, చివర మిగిలినది 5. రెండంకెల సంఖ్యను 15 చే భాగించగా, పదుల స్థానము మాయమై 5 మిగిలింది. కనుక ఆ రెండంకెల సంఖ్య 5 x 15 = 75. మూడు అంకెల సంఖ్యను 5 చే భాగించగా, వందల స్థానము మాయమై 75 మిగిలింది. అంటే ఆ మూడు అంకెల సంఖ్య 75 x 5 = 375. నాలుగు అంకెల సంఖ్యను 9 చే భాగించగా, వేల స్థానములోని అంకె మాయమై 375 మిగిలింది. అనగా నాలుగు అంకెల సంఖ్య 375 x 9 = 3375.

**5.** సమాధానము : 25.839 చదరపు మీటర్లు.
వివరణ: గుడారములోని క్రింది భాగము స్థూపము. దాని వ్యాసము 2.1 మీటర్లు. దాని ఎత్తు 3 మీటర్లు. ఆ భాగపు ప్రక్కతల వైశాల్యము 2πrh. అనగా 2 x (22/7) x (2.1/2) x 3 = 19.8 చదరపు మీటర్లు.

గుడారములోని పై భాగము శంకువు. దాని వ్యాసము 2.1 మీటర్లు. దాని ఎత్తు 1.5 మీటర్లు. ఆ భాగపు ప్రక్కతల వైశాల్యము $\pi rS$. $S = \sqrt{(1.5^2 + 1.05^2)} = 1.83$.
అనగా శంకువు ప్రక్కతల వైశాల్యము = (22/7) x (2.1/2) x 1.83 = 6.039 చదరపు మీటర్లు.
కావున ఆ గుడారము నిర్మించడానికి 19.8 + 6.039 = 25.839 చదరపు మీటర్ల కాన్వాసు అవసరమవుతుంది.

## సమస్యల'తోరణం' - విజేతలు

1. సరళ మామిడిపల్లి, సిన్సినాటి, ఒహాయో.
2. వాసంతి మాఘవు, కాలిఫోర్నియా.
3. రవి భాగవతుల, చికాగో.
4. టి. అనూప్, తూర్పు గోదావరి జిల్లా.
5. శొంఠి శారద, కాకినాడ.

## చెప్పుకోండి చూద్దాం! - ఇదిగో మేమే చెప్పేస్తున్నాం!!

1. శ్రీమతి సరోజినీ నాయుడు.
2. భాసుడు.
3. హవామహల్ రాజస్థాన్ రాష్ట్రములోని జైపూర్ పట్టణములో ఉంది.
4. దక్షిణకాశిగా పేరు పడ్డ ద్రాక్షారామము తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ సమీపాన ఉన్నది.
5. సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్.
6. జలాంతర్గాములలోనున్న సైనికులు భూతలం లేదా సముద్ర ఉపరితలంపైనున్న వారిని చూడడానికి పెరిస్కోప్ ఉపయోగిస్తారు.
7. నానో సెకెండ్ అనగా సెకనులో వందకోట్లవ వంతు.
8. వెండి సంకేతం Ag.
9. సి. కె. నాయుడు క్రికెట్ రంగములో ప్రసిద్ధులు. ఆయన 1916,1963 మధ్య కాలంలో చక్కని బ్యాటింగ్‌తో పేరు తెచ్చుకున్నారు.
10. ' బ్యాక్ హాండ్' అనే పదము లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ ఆటలలో ఉపయోగిస్తారు.

**చెప్పుకోండి చూద్దాం! - విజేతలు : 1.** రవి భాగవతుల, చికాగో.

**కొటేషన్స్:**

- కీర్తి కాంక్ష లేకుండా చేసేదేదో చక్కగా చేయడమే విజయానికి మూలం.
- ఉన్నత శిఖరాలు కూడా నేల మీదే ప్రారంభమవుతాయి.
- త్వరగా లేచిన పక్షికే నాలుగు పురుగులు దొరుకుతాయి.
- కోరిక ఆలోచనకు మూలం.